తప్పుడు లెక్కలు చూపితే ఇబ్బందులు తప్పవు

చిల్లకూరు : పన్ను చెల్లింపుదారులు తప్పుడు లెక్క లు చూపితే భవిష్యత్తులో చిక్కులు తప్పవని ఆదా య పన్నుశాఖ అదనపు కమిషనర్ టీవీ వంశీధర్ తెలిపారు. గూడూరులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలు లో గురువారం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఆర్ క్రిష్ణమోహన్, నాగరాజు, ఆడిటర్లు రామోహ న్‌రావు, చంద్రమౌళి, వీఎంసీ ప్రసాద్ పాల్గొన్నారు.

ముందే వచ్చిన సంక్రాంతి

చిల్లకూరు : గూడూరు పట్టణం, రూరల్ ప్రాంతాలు, చిల్ల కూరు మండలంలోని పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేశారు. చింతవరంలో ఉన్న రేస్ పాఠశాలలో విద్యార్థులు భోగి మంటలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ బాలచెన్నయ్య సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి కోన ముస్తాబు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం వైకుంఠ ఏకాదశికి ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. శ్రీవారి నిత్యకల్యాణ మండపంలో బంగారు కాంతులతో ఉట్టిపడేలా 7 ద్వారాలను తీర్చిదిద్దినట్టు తెలిపారు. బంగారు గరుడ వాహనంపై శ్రీవారిని కొలువుదీర్చి శుక్రవారం తెల్లవారు జామున స్వామివారి దర్శనా నికి భక్తులను అనుమతిస్తామని వివరించారు.

జాబ్‌కార్డుల దుర్వినియోగంపై విచారణ

కలువాయి:మండలంలోని చింతలపాళెంలో ఉపాధి హామీ జాబ్‌కార్డుల దుర్వినియోగంపై డ్వామా అంబు డ్స్‌పర్సన్ వెంకటరెడ్డి గురువారం విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ మస్తాన్‌బాబు జాబ్ కార్డుల ను దుర్వి నియోగం చేసి నిధులను పక్కదారి పట్టించాడని ఆరో పణలు రావడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం


ఇళ్లు కూల్చివేతపై అధికారులను ప్రశ్నిస్తున్న 9 వార్డు కౌన్సిలర్ కళ్యాణి

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం వాడివేడిగా సాగింది. తమకు తెలియ కుండానే ఇష్టం వచ్చినట్టు చేసుకుంటూ పోతే తాము ఎందుకని మరికొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ గుర్తుపై గెలిచి అధి కార పార్టీ కౌన్సిలర్‌నని 7వ వార్డు కౌన్సిలర్ చంద్ర శేఖర్‌రెడ్డి చెప్పడంపై ఆరిశంకరయ్య, పూజారి లక్ష్మి, తంబ సుఖ న్య అడ్డుకున్నారు. దీంతో చంద్రశేఖర్ రెడ్డి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య మాట్లాడుతూ కాం ట్రాక్టర్ల బిల్లుల కోసమే కౌన్సిల్ సమావేశం నిర్వహి స్తారా... అని నిలదీశారు. 9వ వార్డు కౌన్సిలర్ కం దాటి కళ్యాణి మాట్లాడుతూ తమ వార్డులోని ఉపా ధ్యాయనగర్‌లో పదేళ్ల క్రితం ఇచ్చిన పట్టాలతో పలువురు పేదలు ఇళ్లు నిర్మించుకున్నారని, నోటీ సులు ఇవ్వకుండానే ఇళ్లు కూల్చివేయడం ఎం తవరకు సమంజసమన్నారు. కనీసం ఇంట్లోని వస్తువులను తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వ కపోవడం దారుణమన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ ఎంఏ నారాయణ మాట్లాడుతూ పట్టణంలోని కుమ్మరిగుంట ప్రాంతంలో రూ.3 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని నకిలీ పట్టాలతో ఆక్రమించు కున్నా పట్టించుకునే నాథుడు లేడన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య మాట్లాడుతూ తమ వార్డులో రూ.30 లక్ష లతో నిర్మించిన జంతువ ధశాల భవనాన్ని ప్రభుత్వ కార్యకలాపాల కోసం వినియోగించాలన్నారు.

రూ.కోటి పరిహారం ఇవ్వాలి

నాయుడుపేట టౌన్: భక్తులకు వసతులు కల్పించ డంలో ప్రభుత్వం విఫలమైందని టీటీడీ మాజీ సభ్యుడు, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు జారీ చేయడంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా భక్తుల ప్రాణాలు బలి తీసుకుని తిరుమల ప్రవిత్రతను మంట కలిపారని ధ్వజ మేత్తారు. మృతుని కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తిరుపతి ఘటన ప్రభుత్వ వైఫల్యమే

పెళ్లకూరు:తిరుపతిలో తొక్కిసలాట కూటమి ప్రభు త్వ వైఫల్యమేనని డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి దుయ్యబట్టారు. ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరన్నారు. జగన్ పాలనలో భక్తులు ప్రశాంతంగా దైవదర్శనం చేసుకు న్నారని గుర్తు చేశారు. దుర్ఘటనకు ముఖ్యమంత్రి చం ద్రబాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలన్నారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి


మృతి చెందిన సర్పంచ్ పోలా ప్రసాద్

సూళ్లూరుపేట రూరల్ : గోపా ల్‌రెడ్డి పాళెం పంచా యతీ సర్పంచ్ నెల్లిపుడి పోలా ప్రసాద్ (37) గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు బుధవారం రాత్రి గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నెల్లూరు కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి, ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, బాబురెడ్డి తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వ్యాపార కేంద్రంగా గూడూరు


గూడూరుకు ఐకాన్‌గా నిలిచే టవర్ క్లాక్ సెంటర్


గూడూరులో వ్యాపార కేంద్రంగా ఉండే రాజావీధి

- పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి
- స్థిర నివాసం ఏర్పరుచుకుంటున్న ప్రజలు

చిల్లకూరు : రైల్వే జంక్షన్‌తోపాటు అతి పెద్ద నిమ్మకాయల మార్కెట్ ఉండడంతో గూడూరు పట్టణం రోజురోజుకూ విస్తరి స్తోంది. అంతేగాక చెన్నై నగరానికి దగ్గ రగా ఉండడంతో ఆది నుంచి వ్యాపార కూడలిగా ఉంది. గూడూరు డివిజన్‌లో పలు రకాల సహజ వనరులు విరివిగా దొరుకుతుండడంతోపాటు సుమారు 75 కిమీ దూరం సముద్ర తీరం విస్తరించి ఉంది. ఈ క్రమంలో రొయ్యల సాగుకు అనుకూలంగా మారింది. వీటికి విదే శాల్లో విపరీతమైన గిరాకీ ఏర్పడడంతో ఎంతో మంది పారిశ్రామికవేత్తలు, ఈ ప్రాంతం నుంచి ఆయా వనరులను ఎగు మతులు చేస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఇలాంటి సహజ వనరులు ఉన్న చోటే పరిశ్రమలు ఏర్పాటు చేస్తే పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందు తుందని భావించిన కేంద్రం ప్రభుత్వం పలు పరిశ్రమల ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. దీంతో డివిజన్‌లోని చిల్లకూరు మండలం తమ్మినపట్నం ప్రాంతంలో క్రిస్ సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

స్థానికంగానే కార్పొరేట్ వైద్యం

గతంలో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు, చెన్నై, తిరుపతి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చేలా పలువురు ప్రయివేటు వైద్యులు కార్పొరేట్ ఆస్పత్రులను ఏర్పాటుచేస్తు న్నారు. అత్యాధునిక పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం గూడూరులో జనరల్ సర్జన్లతో పాటు కంటి, ఎము కలు, పిల్లలు లేని వారికి కోసం సంతానోత్పత్తి కేం ద్రాలు ఏర్పాటయ్యాయి.

విరివిగా సహజ వనరులు



గూడూరు డివిజన్‌లోని పలు మండలాల్లో దొరికే అపారమైన సహజ వనరులకు దేశ విదేశాల్లో మంచి గిరాకీ ఉంది. సహజంగా దొరికే సిలికా, మైకా, క్వార్జ్ ఖనిజ సం పద, నిమ్మ, మామిడి కాయలు, రొయ్యల ఎగుమతులతో గూడూరు కు మంచి గుర్తింపు లభించింది. దీంతో ఈ ప్రాంతం వ్యాపార కూడ లిగా మారింది. దీన్ని గుర్తించిన కార్పొరేట్ సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు లభిస్తుండడంతో గూడూరులో స్థిర నివాసాలు ఏర్పరుచుకునేందుకు ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. స్థలాలకు డిమాండ్ పెరగడంతో జాతీయ రహదారికి ఇరువైపులా భారీ లేఅ వుట్లు వెలుస్తున్నాయి. అలాగే భారీ లేవుట్‌లలో విలాసవంతమైన భవనాలు వెలుస్తుండడంతో గూడూరు పట్టణం కూడా బాగా విస్త రిస్తుంది. పలు కార్పొరేట్ కళాశాలలు ఏర్పాటుకావడంతో తల్లిదం డ్రులు తమ పిల్లలను ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చేరుస్తున్నారు.

ఆటోమొబైల్ హబ్‌గా గూడూరు

గతంలో వాహనాలు మరమ్మతులకు గురైతే స్పేర్ పార్ట్సు కోసం చెన్నైకి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం వివిధ కంపెనీలకు చెందిన షోరూంలు ఏర్పాటు కావడంతో ఆటో మొబైల్ రంగంలో కూడా గూడూరు పట్టణం అభివృద్ధి చెం దుతోంది. ఇటీవల ప్రపంచంలోనే తొలిసారి గ్యాస్, పెట్రోల్‌తో నడిచే సుజికీ ద్విచక్ర వాహనాన్ని అనీల్ బజాజ్ షోరూం ద్వారా మార్కెట్టులోకి విడుదల చేశారు. సంక్రాంతి సమయంలో వాహ నాల కొనుగోలుదా రులు కోసం షోరూం యజమానులు పలు రకాల రాయితీలు అం దిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నారు.



పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి

తిరుపతి జిల్లాలో బంగాళాఖాతం సముద్ర తీరం సుమారు 75 కిమీ దూరం వరకు విస్తరించి ఉంది. ఈ ప్రాంతం బ్రిటీషు కాలం నుంచి వాణి జ్య, వర్తక ప్రాంతంగా ఉంది. దీంతోనే వాకాడు, మొనపాళెం సమీపంలో లైట్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడికి పడవల ద్వారా వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. నేడు అదే ప్రాం తంలోనే దుగ్గరాజపట్నం పోర్టు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరు తున్నారు. అలాగే సముద్ర తీరం ఎక్కు వగా ఉండడంతో పాటు పురాతన ఆల యాలు, ఎన్నో చూడదగ్గ ప్రాంతాలు గూడూరుకు అతి చేరువగా ఉన్నాయి. దీంతో ఈ ప్రాంతం పర్యాటకంగాను అభివృద్ధి చెందుతోంది.

అతిపెద్ద నిమ్మకాయల మార్కెట్



గూడూరులో దేశంలోనే అతిపెద్ద నిమ్మకాయల మార్కెట్ ఉంది. ఇక్కడి నుంచి దేశ విదేశాలకు నిమ్మకాయలు ఎగుమతి అవుతున్నాయి. వేలాది మం ది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా యి. ఈ క్రమంలో చుట్టుపక్కల ప్రాం తాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తుం టారు.